నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
25 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

## ఆ పక్కన ఉంటావా నాయకా..
# మా పక్కకు వస్తావా..!!

**అభ్యర్థి ఒక్కరే.. గుర్తే మార్పు**

- 'ప్యాన్' పోయి..'సైకిల్' వచ్చేనా
- 'ఎంపి లావు' మళ్ళీ పల్నాడు నుంచే
- బిసికే ఎంపి సీటు అంటోన్న వైసిపి
- నర్సరావుపేటలో బలంగా ఉన్న వైసిపి
- పాత పరిచయాలు గట్టెక్కించే అవకాశం
- మారుతోన్న పల్నాడు రాజకీయం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

పల్నాడులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోన్న ప్రధాన పార్టీలు ఆర్థిక, అంగ బలం ఉన్న నేతలను తమ వైపుకు తిప్పుకునేందుకు వ్యూహాత్మక చర్యలకు దిగుతున్నాయి. ఎన్నికలను పురస్కరించుకుని తమ బలాన్ని పెంచుకోవాలన్న భావనతో పార్టీలు ప్రత్యర్థి పార్టీల నేతలకు గాలం వేస్తున్న పార్టీలు ఆపరేషన్ ఆకరుష కోసం ప్రత్యేక బృందాలనే ఏర్పాటు చేసుకుంటున్నఆరు. ఆ బృందాలు పార్టీలోని నేతలను అనేక తాయిలాలు ఎరవేస్తున్నారు. ఆపక్కన ఉంటావా..నాయకా.. మా పక్కకు వస్తావా అంటూ రాగాలు తీస్తున్నారు. ఇటీవల వైసిపి నెలకొన్న అసమ్మతి రాగాలను తమ వైపుకు తిప్పుకునే విధంగా పార్టీలో చేర్చుకుంటున్నఆరు. అభ్యర్థులు ఎంపిక విషయంలో వైసిపి చేపట్టిన ప్రక్రియను ను కొందరు నేతలు వ్యతిరేకిస్తున్న తరుణంలో వైసిపి నేతలు పార్టీకీ రాజీనామా చేస్తున్నారు, కొందరు ముందు నుంచే ప్రత్యర్థి పార్టీలలో సీటు విషయం మాట్లాడుకుని రాజీనామాలు చేస్తున్నారు. కొందరు అసెంబ్లీ సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నా అధికార వైసిపి చాన్సు ఇవ్వని నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీలో చేరేందుకు వెనుకాడటంలేదు. అధికారమే ఆలంబనగా చేసుకుంటున్న నాయకులు తమకు ఇష్టంఉన్న పార్టీలోకి వెళుతున్నారు. ముఖ్యంగా అధికార వైసిపి కాదకున్న వారుఇటు జనసేన, అటు టిడిపి పంచన చేరుతున్నారు. అదే విధంగా టిడిపిలో పొసగని వారు అధికార వైసిపి వైపు చూస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో మొహమాటం లేకుండా అభ్యర్థులను ఎంపిక చేస్తున్న వైసిపి తదనుగుణంగా మళ్ళీ మార్పులు చేయడం లేదు.ఇటీవల వైసిపిని వీడిన ఏలూరు ఎంపి వల్లభనేని బాలశౌరి జనసేన లో చేరారు. అదే విధంగా పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారధి కూడా టిడిపి చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పల్నాడులోనే మంచి నేతగా గుర్తింపు తెచ్చుకున్న నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు సేతం పార్టీ, ఎంపి పదవికి రాజీనామా చేయడంతో పల్నాడు విస్తృతంగా చర్చ జరుగతోంది. నర్సరావుపేట ఎంపి సానం కోసం వైసిపి అధిష్టానం బీసీని నిలబెట్టాలని భావించింది. దీంతో కృష్ణదేవరాయ లును గుంటూరుకు మార్చాలని భవించింది. అయితే కృష్ణదేవరాయలు నిరాకరించడంతో కొన్ని

మిగతా 3వ పేజీలో






# డ్వాక్రా మహిళల అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం..

**వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ చేపట్టిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

డ్వాక్రా మహిళల అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగో విడత ఆసరా నిధులను విడుదల చేసిన సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా పట్టణంలోని లెనిన్ నగర్ లో స్థూపం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి విడుదల చేసిన నాలుగో విడత ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం మిగతా 3వ పేజీలో





టీడీపీలోనే బీసీల అభివృద్ధి - 3వ పేజీలో

# త్రిముఖ పోరు తప్పదా..!

- ఒక వైపు టిడిపి,జనసేన
- మరో వైపు కాంగ్రెస్,వామపక్షాలు
- రెండు పక్షాలను ఎదుర్కొనేందుకు వైసిపి
- సందిగ్ధంలో బీజేపీ

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

రాష్ట్ర రాజకీయాలు మారే విధంగా తొలి రోజే వైఎస్ షర్మిలా సిక్సర్ కొట్టిందా..అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న భావనతో జనసేన,టిడిపి కలిసి వైసిపిని గద్దెదింపాలన్న వ్యూహంలో భాగంగా రెండు కలిసి ప్రయాణం మొదలు పెట్టాయి. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా కాంగ్రెస్ వైఎస్ షర్మిలను రంగంలోకి దించింది.ఇప్పటికీ వరకు సుప్తావస్థలో ఉన్న కాంగ్రెస్‌కు జవజీవాలు వచ్చినట్లుగా భావిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా టర్న్ అవుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక నుంచి ఒకఎత్తు అనే విధంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.ఇదిలావుండగా, ఆదివారం మిగతా 3వ పేజీలో

## నిరుపేదలకు బోజన ప్యాకెట్లను పంపిణీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణానికి చెందిన కీర్తిశేషులు నేరెళ్ళ హరినాథ్ పుణ్య తిథి సందర్భంగా, భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో 586 వ రోజున వీరి కుటుంబ సభ్యుల దాతృత్వం తో గీతా మందిరం, సత్తెన పల్లి ప్రభుత్వ వైద్యశాలలో నిరుపేద లకు బోజన ప్యాకెట్లను పంపిణీ చేశా రు. బుదవారం నేరెళ్ల హరి నాథ్ ధర్మపత్ని భాగ్యలక్ష్మి, వీరి కుమా రులు, కుమార్తె అయిన మోహన్, మాధవ, శ్యామ్, బోగ్గవరపు కళ్యాణి ల ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ ను అందించారు. ప్రభుత్వ వైద్యశాలలో జీవన జ్యోతి, గీతా మందిరం వద్ద కుంచనపల్లి శ్రీనివా సరావు బోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా భరతమాత రూపశిల్ప, సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈనాటి దాతలకు, వారి కుటుంబ సభ్యులకు హృదయ ధన్యవాదాలు తెలిపారు.

## అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



గురజాల, మేజర్‌న్యూస్
పట్టణంలో అనిగ్రేస్ వృద్ధాశ్రమం నందు చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కావూరి వెంకటేశ్వర్లు (బుజ్జి) మనవడు వైభవ్ 6వ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలవెల్లి సాయికిరణ్, జానకి రామ్ గూడూరి,ఆశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పట్టణం 25వ వార్డు కు చెందిన నాగం గిరిధర్ మృతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణం 25వ వార్డుకి చెందిన నాగం గిరిధర్ అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు గిరిధర్ మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చులకు రూ.10,000లు అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు, 25వ వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి సురేష్, నాయకులు ఇర్రి రాఘవ, ఇంటూరి నాగేశ్వరరావు, నారాయణ, బొంతా రమణయ్య, తులం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరిటాల రవి, ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి వేడుకలు





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ లో మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మి నారాయణ క్యాంపు ఆఫీస్ నందు రాయలసీమ రారాజు కీర్తిశేషులు పరి టాల రవీంద్ర, సంగం డైరీ వ్యవస్థా పకులు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. పార్టీకి వారు చేసిన సేవలను ఈ సందర్భ ంగా నాయకులు కొనియాడారు. నియోజకవర్గ పరిశీ లకులు తాత జయప్రకాష్ నారాయణ, సత్తెనపల్లి మున్సిపల్ మాజీ– చైర్మన్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామ స్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ –చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల సాంబ య్య, పూజల వెంకట కోటయ్య, దివ్వెల శ్రీనివా సరావు, జిల్లా పార్టీ ఉపా ధ్యక్షులు గన్నమనేని శ్రీని వాసరావు, బుడగలా సుబ్బారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటి నేని శ్రీనివా సరావు, నియో జకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ సయ్యద్ రాంబో బుడే, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నోముల ప్రకాష్, జిల్లా తెలుగు యువ త కార్యదర్శి జొరిగే శ్రీనివా సరావు, ఐ టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ నూరుల్లా, నాయకులు బలి జేపల్లి సురేష్, మారెళ్ళ స్వామి, జింక లోకే శ్వం రావు, దేవతి శివప్రసాద్, బండా రు నాగరాజు, షేక్ గౌస్, చిలక నరేష్, దనేకుల సాంబశివరావు, నోముల రమణ, బద్దుల సుధాకర్, గుంటూరు ఆశీర్వాదం, యర్రా వెం కటేశ్వరరావు, ప్రత్తిపాటి హరే కృష్ణ, చింతల రాంబాబు, నాగమల్లే శ్వరరా వు, చిలక శ్యామ్, పల్లె మార్కురాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సత్తెనపల్లిలో ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి**
సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ళ సంఘం డైరీ ఆవరణలో బుధవారం సంఘం డైరీ వ్యవస్థాపకు లు ధూళి పాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం జరిగిం ది. తొలుత వీరయ్య చౌదరి విగ్రహానికి, అదేవి ధంగా మాజీ డైరెక్టర్లు పోపూరి కృష్ణారావు, కొర్ర పాటి సుబ్బయ్య చిత్రపటాలకు సభ్యులు, నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. సంగం డైరీ నిర్మాణానికి వీరయ్య చౌదరి చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎల్లినేడి రామస్వామి, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబ య్య, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరే శ్వరరావు, సంఘం డైరీ డైరెక్టర్ పోపూరి కృష్ణకు మారి, నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు కట్టా రమేష్, భాస్కరరావు, డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

# డీ బి ఆర్ సి ఆధ్వర్యంలో... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఎగ్జిబిషన్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా, సత్తనపల్లి మండలం, అబ్బూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలకల దినోత్సవం సంద ర్భంగా రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాం శాలపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో–ఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముందుగా బాలికను రక్షిద్దాం... బాలికలను చది విద్దాం... అనే అంశంపై ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎ శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ... పాఠశాలలో చదువు కుంటున్న ప్రతి ఒక్క విద్యార్థి కుల, మత బేధ విభేదాలు లేకుండా చదువుపై ఆసక్తితో చదవాలని, చదువు వల్ల జ్ఞానం పెరుగుతుందని, మంచి భవిష్యత్తు ఏర్పడుతుంద న్నారు. ఆడపిల్లలకు ప్రత్యేకమైన రోజు బాలికల దినోత్సవం అనేది మీరు ఆరోగ్యంగా పరిశుభ్రతగా ఉం డటంవల్ల మీ కుటుంబాలు బాగుం టాయని, మీ ఆరోగ్యం గురించి బం గారు తల్లి కార్డు ప్రతి ఒక్క విద్యా ర్థినికి కలెక్టర్ అందిస్తున్నారని, ప్రజా స్వామ్యం అంటే ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ప్రభుత్వం అని అంబేద్కర్ గారి యొక్క భావాలను హక్కులను విద్యార్థులకు తెలియజేశారు. డి వి ఆర్ సి ద్వారా అంబేద్కర్ ఫోటో ఎగ్జి బిషన్ అనేది విద్యార్థులకు ఉప యోగపడుతుందన్నారు. ప్రధానో పాధ్యాయులు డి పాపయ్య మాట్లా డుతూ... విద్యార్థులందరూ సోదర భావంతో క్రమశిక్షణతో ఉండాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఎగ్జిబిషన్ ఎంఈఓ శ్రీనివాసరావు ఉపాధ్యా యులు విద్యార్థులందరూ సందర్శిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి అన్నపూర్ణమ్మ, ఉపాధ్యా యులు శేషురెడ్డి, నాగమల్లే శ్వం రావు, పద్మావతి, సామ్రాజ్యమ్మ, వెంకటేశ్వరరావు, సుధారాణి, జ్యోతి కుమారి, రాధా కుమారి పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే సహించేది లేదు: ఎక్సైజ్ సీఐ వెంకట రమణ



గురజాల, మేజర్‌న్యూస్
తెలంగాణ అక్రమ మద్యం విక్రయిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ వెంకట రమణ అన్నారు. పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురజాల సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రెండు రోజు ల్లోనే రెండు కేసులు నమోదు చేసిన ట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయిస్తున్న పల్లెగుంత గ్రామానికి చెందిన పేరుపోగు మల్లయ్య వద్ద పది మద్యం బాటీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణ మద్యాన్ని తరలిస్తున్న మాదిరాజు సురేష్ వద్ద 29 బాట లను స్వాధీనపరచుకొని 41 ఏ నోటీ సులు ఇచ్చినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా నాటుసారా, తెలం గాణ మద్యం, గంజాయి విక్రయాలు జరిపితే కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా విక్రయి స్తున్నట్లు సమాచారం వస్తే తమకు తెలిపితే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. 85559 66363 ఈ నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ పాల్గొన్నారు.

## కర్పూరి ఠాకూర్ సేవలు మరువలేనివి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి పట్టణంలో ని బీసీ సంఘ కార్యాలయంలో కర్పూరి 100వ జయంతి వేడుకలను బుధవారం బీసీ సంఘ నాయకులు ప్రత్తిపాటి హరే కృష్ణ ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ... జన నాయక్‌గా ప్రసిద్ధి చెందిన మాజీ సీఎం, దివంగత కర్పూరి ఠాకూర్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన శత జయంతి సందర్భంగా కేంద్రం భారత రత్న ప్రకటించడం గొప్ప విష యమన్నారు. ఆయన చూపిన బాటలోనే అందరూ పయనించాలన్నారు. సామాజిక న్యాయం కోసం నిరంతరాయంగా పోరాడిన కర్పూరి ఠాకూర్ కోట్ల మంది జీవితాల్లో మార్పులు తీసుకొచ్చారన్నారు. సామాజిక న్యాయం, పేదలు, దళితుల సంక్షేమానికి ఆయన విశేషంగా పాటుపడ్డారన్నారు. 1978లో బీహార్‌లో బీసీలకు 26 శాతం రిజర్వేషన్ అమలు చేసి జననాయక్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి ప్రసాద్, చిరంజీవి శ్రీనివాస్, కుమ్మరి దస్తగిరి, చి.కా అంకమ్మరావు, పి.ప్రకాష్ రావు, పిక్కలి శివ, సతీష్, చావల వేంకటేశ్వర్లు, షేక్ చిన్న షరీఫ్ శేఖర్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కలెక్టర్ కు ఫిర్యాదు



నరసరావుపేట, మేజర్‌న్యూస్
రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లాలో వినూత్నంగా చేపట్టిన డైయిల్ యువరు కలెక్టర్ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నది. బుధవారం ఉదయం రాజకీయ ప్రతినిధులు పాత్రికేయ ప్రతినిధుల మధ్య తొలిసారిగా గంట పాటు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో సుధూర ప్రాంతాల నుంచి సుమారు 12 మంది డ యల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఫోన్ చేసి వారి సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అందులో 8 మంది ఓటర్లుగా తొలగింపు గురించి మరియు ఒకళ్ళు డబుల్ ఎంట్రీలు మరొకరు ఓటరుగా చేర్పు గురించి మరో ఇద్దరు ఎన్నికల యేతర సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఎన్నికలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారితో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వినాయక పాల్గొన్నారు.

## ఆ పక్కన ఉంటావా నాయకా.. మా పక్కకు వస్తావా..!!

(మొదటి పేజీ తరువాయి)

రోజులు ఈ సీటుపై అనిశ్చితి నెలకొంది.దీనికి తెరదించాలన్న భావనతోనే కృష్ణదేవరాయలు పార్టీకీ, ఎంపి పదవికి కూడా రాజీనామా చేశారు. ఎంపి కృష్ణదేవరాయలు బాటలోనే మరి కొందరు వైసిపి నేతలు వెళ్ళే అవకాశం కనిపిస్తోంది. ఇదిఇలావుండగా, వైసిపిలోనే బలమైన బీసీ నేతగా ఉన్న జంగా కృష్ణమూర్తి సైతం అధిష్టానం పట్ల ఆగ్రహంగా ఉన్నారు. తాను గురజాల సీటును ఆశిస్తున్నానన్నారు. ఈవిషయం గతంలోనే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళినా ఇంత వరకు ఏ విషయం తెలియజేయలేదన్నారు. అధిష్టానం నిర్ణయం బట్టి తన నిర్ణయం ఉంటుందని అప్పటి వరకు వేచి చూస్తానని చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా అభ్యర్ధులు ఎంపిక విషయంలో వైసిపి చేపడుతున్న చర్యలు కొందరు పార్టీ వీడేందుకు దోహద పడుతున్నాయని వైసిపి నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇందులో నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ఉదంతమేనని వ్యాఖ్యానిస్తున్నారు. రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు అభ్యర్ధుల దగ్గరనుంచి బూతు లెవల్ ప్రక్రియ వరకు అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని వ్యూహాత్మకంగా వెళుతున్నాయి. ఎక్కడ తప్పటడుగు వేసిన మొదటికే మోసం వస్తుందని పార్టీలు ఆచా తూచి వ్యవహరిస్తున్నాయి. కాగా, వైసిపి అభ్యర్ధుల ఎంపిక విషయంలో జరుగతోన్న అంశాలను బట్టి కొందరు పార్టీలు వీడుతున్నారు. అదే టిడిపి, జనసేన అభ్యర్ధులను ఎంపిక చేసేటప్పుడు ఇక్కడ నాయకులు మాత్రమే వివాదం చోటు చేసుకుంది. అదే జనసేన, టిడిపి అభ్యర్ధులు ఎంపిక చేసేటప్పుడు అక్కడ కూడా నాయకుల అలుకులు, పలుకుటు, జంపింగ్‌లు ఉంటాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## త్రిముఖ పోరు తప్పదా..!

(మొదటి పేజీ తరువాయి)

పిసిసి పగ్గాలు చేపట్టిన రోజే టిడిపి,వైసిపి పార్టీలు బిజేపికి తొత్తులంటూ షర్మిల వ్యాఖ్యానించింది. అదే విధంగా తొలిరోజు ఆర్టీసీ బస్సులో ప్రయానించిన షర్మిల పాలన గురించి అడిగి తెలసుకున్నఆరు. ఇందులో విశ్రమ స్పందన వచ్చిన నేపధ్యంలో అక్కడే విలేకరులతో మాట్లాడారు. ఒక వైపు ప్రతి పక్షాలు అందరం కలిసి వస్తాం..మీ అభివృద్ధిని తెలియజేయండి అంటూ ప్రశ్నలు సందించింది. ఒక చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విమర్శలకు తోడుగా కాంగ్రెస్ నేత షర్మిల వ్యాఖ్యలతో రాష్ట్రంలో త్రిముఖపోటీ తప్పదేమోనన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.ఒక వైపు టిడిపి,జనసేన మరోవైపు కాంగ్రెస్ వామపక్షాలు, ఇంకో వైపు ఇద్దరిని ఎదుర్కోబోతోన్న అధికార వైసిపి కలిసి మొత్తంగా త్రిముఖ పోటీకీ పార్టీలు సిద్దమవుతున్నాయి. కాగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా ప్రంగాలలో దూకుడుగా వెళుతున్నారు. అన్నిఈ పార్టీలు కలిసి వచ్చినా వైసిపిని ఎదుర్కోలేవన్న భావనను వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్ధుల ఎంపిక దగ్గరనుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న జగన్ ప్రచార సరళిలో కూడా నూతన పంధాను తీసుకొస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఎమ్మెలేంప్యు అభ్యరులనే కాకుండా వ&ంతీయశ్రేణి నేతలను కూడా రంగంలోకి దించుతున్నారు. వైసిపి సోషల్ మీడియా కూడా దూకుడుగా వెళుతోంది.

**దూకుడుగా వెళుతోన్న టిడిపి, జనసేన కూటమి:**

అధికార వైసిపి వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ఎండగడుతోన్న టిడిపి, జనసేన కూటమి మరింత దూకుడుగా వెళ్ళాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా ఉభయ గోదావరి జిల్లాలలో స్టార్ క్యాంపెయిన్‌గా జనసేన అధినేత పవన్ కళ్యాన్ చేయాలని నిర్ణయించగా, రాయలసీమ ఉమ్మడి గుంటూరు,కృష్ణా జిల్లాలో చంద్రబాబు, అన్నింటిని కలగలిపి వెళ్ళాలని లోకేష్ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.అయితే ప్రస్తుతం జనసేన ఒక వైపు బిజేపి, మరో వైపు టిడిపితో కలిసి ఉన్న నేపధ్యంలో బిజేపి కలుస్తుందా..? అన్న సందేహం వ్యక్తమవుతోంది.ఒక వేళ బిజేపి కూడా టిడిపి,జనసేనతో కలిస్తే ,వాపపక్షాలు కోంగ్రెస్‌తో జత కట్టే అవకాశం ఉంది. ఇదిలావుండగా, అన్నిఈ పార్టీలు ఉమ్మడిగా వైసిపిని ఎదుర్కోవాలన్ భావించినటప్పటికీ అధికార వైసిపి ఒంటరిగానే వారిని ఎదుర్కోవాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. మెత్తం మీద షర్మిల రాకతో రాష్ట్రంలో త్రిముఖపోరు ఉంటుందన్న భావన వ్యక్తమవుతోంది.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు : మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రతిభ ఉండి ఆర్థిక పరిస్థితులు కారణంగా ఉన్నత చదువులు చదువలేకపోతుంటారు చాలా మంది పేద విద్యార్థులు. అలాంటి ప్రతిభ కలిగిన వారికి తనవంతుగా భరోసా కల్పిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ. విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన పుస్తకాలు, దుస్తులతో పాటు ఆర్థిక అవసరాలను తన మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నారు. తాజాగా గుంటూరు శ్రీనివాసరావు తోట 5వ లైన్‌కు చెందిన చింతా ఆదిత్య ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మన్నవ మోహనకృష్ణ చంద్రన్న విద్య దీవెన పేరుతో ఆర్థిక సాయం అందజేశారు. ఆదిత్య ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం చేశారు. చదువును మధ్యలో ఆపేసిన వారు ఎవరైనా సరే తమను సంప్రదిస్తే అలాంటివారికి తమను సంప్రదిస్తే అలాంటి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మన్నవ మోహనకృష్ణ వెల్లడించారు.

# టీడీపీలోనే బీసీల అభివృద్ధి

### జయహో బీసీ సభలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వల్లెల గార్డెన్స్ నందు పట్టణ, మండల బీసీల ఆధ్వర్యంలో నిర్వహించిన "జయహెూ బీసీ" కార్యక్రమంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.యరపతినేని మాట్లాడుతూ ఆ నాడు కాంగ్రెస్ పార్టీ టైంలో డబ్బున్నోడిదే రాజ్యాధికారం డబ్బు ఉన్నవాడికే పరపతి అనేది గుర్తుచేస్తూ... టీడీపీ పార్టీ స్థాపించిన మొదటి రోజు నుండి స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు సముచిత స్థానం కల్పించి వారికి ఉన్నత పదవులు అందజేసి బీసీలకు అండగా నిలబడిన ఘనత ఒక ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన మరణాంతరం టీడీపీ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ వారికి ఉన్నతమైన పదవులు కేటాయిస్తూ ప్రతి బీసీకులాల కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు అందించి ఉన్నత కల్పించిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు .గురజాల నియోజకవర్గంలో బీసీలకు రాష్ట్రస్థాయి సంక్షేమ అధ్యక్షులుగా నియమించి ప్రతి సంక్షేమ పథకాలను అందజేసి, ప్రతి అక్క,చెల్లి కి పసుపు, కుంకుమ కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు...రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రతి బీసీ కులాల వారిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని, ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ప్రతి బీసీ కులాల్లో ఉన్న కుటుంబాలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గుంటుపల్లి నాగేశ్వరరావు జాతీయ క్రమ శిక్షణ సంగం సభ్యులు, తురక వీర స్వామి రాష్ట్ర కార్యదర్శి, భీమవరపు సుబ్బారావు రాష్ట్ర కార్యదర్శి, పాండురంగ శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు, తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్ ,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి , జోన్ - 4 కోఆర్డినేటర్, మద్దిరాల గంగాధర్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, ముస్యం శ్రీనివాసరావు రాష్ట్ర అధికార ప్రతినిధి, గండికోట వెంకటేశ్వర్లు పిడుగురాళ్ల మండల పార్టీ కన్వీనర్, మాచవరం బడిగుంచల వెంకటేశ్వర్లు మండల పార్టీ కన్వీనర్, కామిశెట్టి రమేష్ పిడుగురాళ్ళ జనసేన పార్టీ మండల కన్వీనర్, షేక్ ఖాసిం పల్నాడు జిల్లా సంయుక్త కార్యదర్శి, బొమ్మనబోయిన నాగరాజు యాదవ్ గురజాల నియోజకవర్గ బి.సి. సెల్ అధ్యక్షులు, బత్తుల రాంబాబు రాష్ట్ర బి.సి కార్యదర్శి, మున్నా రాంబాబు యాదవ్ , పల్నాడు జిల్లా బి.సి. సెల్ అధ్యక్షులు, మేకల వెంకట సాంబశివరావు పార్లమెంట్, వల్లెపు రామకృష్ణ , ఆర్గనైజింగ్ సెక్ర, యడవల్లి ఏడుకొండలు పల్నాడు జిల్లా గౌడ్ సంగం ఉపాధ్యక్షులు, యరగాని వెంకట్ (లడ్డు) టి.ఎన్.టి.యు.సి పిడుగురాళ్ల,నాయకులు, తదితర బీసీ నాయకులు, పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి పాటు పడిన పార్టీ టీడీపీ : ప్రత్తిపాటి

**యడ్లపాడు, మేజర్ న్యూస్:** బడుగుబలహీన వర్గాలు బలపడకూడదు, బాగుపడకూడదన్నదే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దురాలోచన అని, బీసీ ల సంక్షేమానికి పాటు పడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్ ప్రతి అడుగు అందుకు సాక్ష్యమన్నారు. నా బీసీలు అంటూ వారికి తీరని అన్యాయం చేసి, అన్ని రంగాల్లో వెనక్కు నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి అవకాశం ఇవ్వక పోగా రాష్ట్రంలో బీసీలను మానసికంగా దెబ్బ తీసేందుకు వారిపై 26 వేలకుపైగా అక్రమ కేసులు మోపారని గుర్తు చేశారు. పల్నాడు జిల్లాకు చెందిన తోట చంద్రయ్య సహా 300 మంది బీసీల్ని వైకాపా ప్రభుత్వం అంతం చేయించిందని ధ్వజమెత్తారు. మండలం లోని ఉప్పరపాలెంలో మంగళవారం జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు ముందుగా గ్రామంలో ప్రత్తిపాటి పర్యటించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిజంగా జగన్‌కు బీసీలపై ప్రేమ ఉంటే గడిచిన ఐదేళ్లలో నియమించిన 700కి పైగా నామినేటెడ్ పదవుల్లో వారికి ఇచ్చిన పోస్టులు ఎన్ని? అందులో ప్రాధాన్యత ఉన్నవి ఎన్ని? 56 బీసీ కులాల కార్పొరేషన్లకు ఇచ్చిన నిధులు ఎన్నో కూడా చెప్పగలరా అని నిలదీశారు. పేరుకు బీసీలకు పదవులు, హెూదాలు ఇచ్చి



వారిపై తన సామాజిక వర్గానికి చెందిన వారితో పెత్తనం చేయించడమేనా జగన్ బీసీ సాధికారిత అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. ప్రస్తుతం జరుగుతున్న వైకాపా సీట్ల కేటాయింపులో కూడా అత్యధికంగా అన్యాయం జరిగింది, జరుగుతోంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాదా అని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. జగన్ హయాంలో బీసీలపై జరిగినన్ని దాడులు, వారి ఆస్తుల కబ్జాలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి నిండాముంచిన జగన్ దారుణాలు చూశాక ఏకతాటి పైకి వచ్చి జయహెూ చంద్రబాబు అంటున్నారని తెలిపారు. చంద్రబాబు సభలకు భారీ సంఖ్యలో తరలి వస్తోన్న ప్రజల్లో బీసీలే అత్యధికం ఉంటున్నారని... బీసీ సాధికారితకు, బీసీలు రాజకీయ అవకాశాలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిదన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 100 కుటుంబాల వారు వల్లేపు చక్రవర్తి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, మండల తెదేపా అధ్యక్షుడు కామినేని సాయిబాబు, చుండు నర్సిరెడ్డి భీమవరపు సుబ్బారావు, తాడి బోయిన చంద్రశేఖర్, మద్దిరాల గంగాధర్, ప్రతిగుడుపు ప్రసన్నాంజనేయ రాజు, తుపాకుల అప్పారావు గారు, నల్లమేకల వెంకటేశ్వర్లు, మద్ది బోయినశివ, మున్న రాంబాబు, అవ్వారు బసవయ్య, తన్నీరు పుల్లారావు, కూరపాటి శివశంకర్, షేక్ సుభాని జనసేన, చింతకాయల కోటి, షేక్ సాయిబాబు, చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం..

(మొదటి పేజీ తరువాయి)

పాటుపడ్డారన్నారు. డ్వాక్రా మహిళలకు గత టిడిపి ప్రభుత్వం హయాంలో గోరంత సాయాన్ని కొండం తలుగా చూపించి ఢంకా కొట్టుకుందన్నారు. అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వరుసగా నాలుగోసారి వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేసిందన్నారు. అలాగే మహిళాభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని, దీనిలో భాగంగా 45 సంవత్సరాలు దాటిన మహిళలకు వేట 18 వేల రూపాయలు చొప్పున ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ వారి అభివృద్ధికి దోహదం చేసిందన్నారు. అలాగే డ్వాక్రా మహిళలకు మహిళా మార్ట్ లను ఏర్పాటు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన పార్టీ వైసిపి అన్నారు. ఆసరా చెక్కుల పంపిణీలో భాగంగా ఆయన నాగుల గుడి, చెరువు కట్ట బజారులోని డ్వాక్రా మహిళలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగాఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ గా ఎన్నికైన కుందుర్తి గురవాచారి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డినీ కలిశారు. సందర్భంగా ఆయన గురువాచారిని అభినందిస్తూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం పట్టణంలోని ఎల్ఐసి కృష్ణారావు బజారు లో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలలో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్లు కొమ్ము ముక్కంటి, జైలాబ్దిన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతా రామారావు, నాయకులు ఎండి గఫార్, ఎండి లతీఫ్, యూత్ నాయకులు గొట్టిముక్కల పవన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కత్తెరపు వాసవి రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సాధారణ యువకుని గా... పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న అవిశ్రాంత కృషికి గాను రాజ్ భవన్ కార్యాలయం నుంచి జనవరి 26 తేదీ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా కొమెర అంకారావు (జాజి ) కి గవర్నర్ తో తేనీటి విందుకు ఆహ్వానం అందింది. పర్యావరణవేత్తగా, ప్రకృతి ప్రేమికునిగా తెలుగు రాష్ట్రాలకు ఈ యువకుడు ఓ ఐకాన్ గా మారాలంటే అతిశయోక్తి కాదు.


ANDHRA PRADESH
RAJ BHAVAN,
VIJAYAWADA

To
SRI K. ANKA RAO
ECOWARRIORS

AT HOME
at Raj Bhavan
on 26th January, 2024.

- అందుకే అందింది రాష్ట్ర గవర్నర్ నుంచి తేనేటి విందుకు పిలుపు
- ఆంధ్ర ప్రదేశ్ రాజభవన్ నుంచి... పర్యావరణవేత్త జాజికి ఆహ్వానం
- ఈ నెల 26న గవర్నర్ తేనేటి విందు

# అతని లక్ష్యం, గమ్యం ప్రకృతి వైపు

కారంపూడి, మేజర్‌న్యూస్

సాదా సీదా సాధారణ ఈ వ్యక్తి జీవితం.... ఎందరికో ఆదర్శం...మరేందరికో స్ఫూర్తి దాయకం.జనవరి 26 తేదీ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కారంపూడి గ్రామానికి చెందిన ఒక సాధారణ వ్యక్తి అయిన కొమెర అంకారావు (జాజి )కి అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ యస్ అబ్దుల్ నజీర్ తో రాజ్ భవన్ లో జరిగే తేనీటి విందుకు ఆహ్వానం అందించారు.

## పర్యావరణ పరిరక్షణకు చేసిన సేవలకు దక్కిన పురస్కారాలు

1.అమెరికాలోని కాలిపోర్నియా చెందిన life tuch ఫౌండేషన్ వారు. టేక్ మహేంద్ర, ఇన్పో సిస్ దిగ్గజాల సరసన జాజి పేరు నిలిపి TAI HERO 2022 అవార్డ్ ప్రకటించియున్నారు.
2.సుచరిండియా వారు 2021 సంకల్ప తార అవార్డ్ హైదరాబాద్ రవీంద్ర భారతిలో స్వీకరించారు.
3.సాక్షి మీడియా గ్రూప్ ఉత్తమ పర్యావరణ వేత్తగా హైదరాబాద్ లో AP గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సతీమణి భారతి ల చేతుల మీదగా 2022 సాక్షి ఎక్స్ లెన్స్ అవార్డు ను పొందారు.
4.పల్నాడు జిల్లా కలెక్టర్ 2023 ఆగస్టు 15 తేదీన ఉత్తమ పర్యావరణ వేత్తగా అవార్డ్ ను సొంతం చేసుకున్నారు.
5.చెన్నైలో ఒక ప్రవేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించారు.
6.దయానంద సరస్వతి ఆశ్రమం (కోచ్చెర్ల ) ఔషద వృక్షమిత్ర అవార్డు ప్రకటించారు.

పలు జాతీయ , అంతర్జాతీయ మీడియా కూడ ఎన్నో ప్రత్యేక కథనాలు పర్యావరణ పరిరక్షకు జాజి చేస్తున్న నిస్వార్థ సేవ ను గూర్చి ప్రచురించాయి. ప్రకృతి నేర్పిన జ్ఞానంతో... జాజికి ప్రకృతి తో వున్న అనుభవంతో రచించిన పుస్తకాలు ఇవే...
1.ప్రాచీన మూలిక వైద్యం
2. ప్రకృతి పాఠశాల
3.ప్రకృతి వైద్యం
4. ప్రకృతి ఆహారం

## గురజాలలో 20 క్వింటాల ఎండుమిర్చిని తగలబెట్టిన గుర్తుతెలియని దుండగులు



గురజాల, మేజర్‌న్యూస్

గురజాల మండలం పల్లెగుంత గ్రామంలో మిరపకళ్లాల్లో కుప్పబోసిన 20 కింటాలు ఎండుమిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి సమయంలో దగ్ధం చేశారు. గ్రామనికి చెందిన ఢీకొండ. రమణ అనే రైతు తన పొలంలో పండిన మిర్చిని కల్లంలో ఆరబోసిన మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. దీకొండ రమణ మూడు ఎకరాల మిర్చిని సాగు చేసాడు. ఈ క్రమంలో మిర్చిని కళ్ళలో ఆరబోయడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. తగలబడిన మిర్చి విలువ నాలుగు లక్షల రూపాయల విలువ ఉంటుందని రైతు తెలిపారు. రైతు మాట్లాడుతూ తనకి గ్రామంలో ఎటువంటి గొడవలు లేవని , ఎటువంటి రాజకీయ కక్షలు కూడా లేవని రైతు తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసులు లోతుగా విచారణ జరిపి , తనకి న్యాయం చేయాలంటూ రైతు కోరారు. జరిగిన సంఘటనపై సంఘటన స్థలానికి , గురజాల పోలీసు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిమ్మల రామ్మోహన్ బాబుకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల మురళీ కృష్ణ అన్నయ్య నిమ్మల రామ్మోహన్ బాబు జనవరి 14వ తేదీన న స్వర్గస్తులైనారు.వారి దశదిన ఖర్మ సందర్భంగా వారి స్వగ్రామమైన గోనెపూడి లో వారి చిత్రపటానికి నివాళలు అర్పించారు. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ,సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు.వారివెంట హిదాయితుల్లా , రత్నారెడ్డి , సాతులూరి కోటి , హను మంతరావు , రవీంద్రారెడ్డి తదితరులున్నారు.

## మంచిని చూడండి.. మనసారా ఆశీర్వదించండి: ఎమ్మెల్యే నంబూరు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ప్రతి కుటుంబానికి పెద్దన్నలా ముఖ్యమంత్రి చేస్తున్న మంచిని చూసి ప్రజలు మనసారా ఆశీర్వ దించాలని పెదకూరపాడు శాసనసభ్యులు నం బూరు శంకరరావు కోరారు. అచ్చంపేట మం డలం తాళ్లచెరువు గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవ నాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. మంచి చేయాలన్న సంకల్పం ఉంటేనే గ్రామస్వ రాజ్యం సాధ్యమన్నారు. ఆ సంకల్పంతోనే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చేస్తున్నామ న్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నామన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా.. అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. తాళ్లచెరువు గ్రామానికి నాలుగున్నరేళ్లలో రూ.20 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం అందించామన్నారు. అవినీతి లేని పారదర్శక పాలన జగనన్నతోనే



సాధ్యమైందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తేనే సాయం అందేదని.. కానీ ఇప్పుడు ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా.. నేరు గా లబ్ధిదారుల ఖాతాల్లో సంక్షేమ సాయం జమ చేస్తున్నామన్నారు. నాలుగేళ్లలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. తాము చేసిన దాంట్లో కనీసం పది శాతమైనా గత ప్రభుత్వంలో చేశారా అని ప్రశ్నించారు.ప్రజలకు మంచి జరుగుతుంటే ప్రతిపక్షాలు ఓర్చుకోలేక బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు మండలాలకు సాగునీరు తెచ్చేందుకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.. త్వరలోనే ఆ హామీ కూడా అమలు చేస్తానని చెప్పారు. చంద్రబాబుకు పని చేయడం చేత కాదని.. చేసేవాళ్లపై బురద జల్లడమే తెలుస న్నారు. మంచి చేసేవారికే ఓట్లు వేయమని సీఎం జగన్ చెప్పారని.. తాను కూడా అదే తాను చెబుతున్నానన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్ల మంచి జరిగిందని భావిస్తేనే తమకు ఓటు వేయాలని సూచించారు.

## వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసు





పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొని డ్వాక్రా అక్కచె ల్లెమ్మలకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి. పట్టణంలోని 33,1,32, 31,28 29, 30,25,27,19,20,21, 22,23, 24,26 వార్డులకు సంబంధించి డ్వాక్రా గ్రూపుల ఆసరా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వంలో డ్వాక్రా గ్రూపులు రుణాలు రద్దు చేస్తాన న్న చంద్రబాబు పట్టణంలో పదివేల మంది డ్వాక్రా సభ్యులు ఉన్నా వారికి కనీసం ఒక్క రూ పాయి కూడా చెల్లించ లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా సంఘాలకు నాలుగు రకాలుగా రుణ మాఫీ చేశా రన్నారు.11 కోట్ల 98 లక్షల రూపాయలు లబ్ధిదా రులకు చెక్కుల రూపాయలు చెక్కులు రూపేణా పంపిణీ చేయడం జరిగిందన్నా రు.గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను,జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హామీలను మీరు పునరాలోచిం చుకోవాలన్నారు.ఇల్లు లేని పేదలకు పట్టాలు పం పిణీ చేశామన్నారు.ఇంకా ఎవరైనా పట్టాలు రాని వాళ్ళు ఎవరైనా ఉంటే సచివాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఇంటింటికి కృష్ణానది నీటిని పంపిణీ చేస్తున్నామ న్నారు.నవరత్నాలు కాకు ండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశా మన్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహే ష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకటసుబ్బా రావు, వైస్ చైర్మన్లు షేక్ జయలాబ్దిన్, కొమ్ము ముక్కంటి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎండి గఫార్, మున్సిపల్ కమిషనర్ ఎ వెంక టేశ్వర్లు, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచి వాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# గడప వద్దకే వైద్యసేవలు తెచ్చిన ఘనత జగన్‌దే: ఎమ్మెల్యే

## చింతపల్లిలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం



పెదకూరపాడు,మేజర్‌న్యూస్
మారుమూల గ్రామాల్లో కూడా మెరుగైన వైద్యసేవలు అందేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేనని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామంలో mgnregs నిధులు రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గతంలో వైద్యసేవల కోసం పేదలు ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు. పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకున్న జగనన్న ప్రతి ఒక్క రికీ నాణ్యమైన వైద్యం అందాలన్న దార్శ నికతతో ప్రతి గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్లు నిర్మిస్తున్నారన్నారు. పెద కూరపాడు నియోజకవర్గంలో రూ.9. 80కోట్లతో 56 హెల్త్ వెల్ నెస్ సెంటర్లు నిర్మించామన్నారు. వీటిలో ఇప్పటికే కొన్ని ప్రారంభించామని మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. పేదల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జగనన్నకు మనమంతా అండగా నిలబడాలని కోరారు.

## ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లకు జేబీపీ ఆధ్వర్యంలో సన్మానం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
ఇటీవల పార్లమెంటులో చేసిన నూతన చట్టాలలో డ్రైవర్ల కు ఇబ్బందిగా ఉన్న హిట్ అండ్ రన్ సెక్షన్ ను చట్టసవరణ చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐపీసీ, సివిల్ ప్రొసీజర్ కోడ్(సిపీసీ), ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం సవరించిందని ఆయన చెప్పారు. అయితే ఇందులో డ్రైవర్ ప్రమాదం చేసి అక్కడ ఉండకుండా పారిపోతే నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయటంతో పాటు రుజువైతే గరిష్ఠంగా పదేళ్ళ జైలు శిక్షపడేలా చట్టం చేశారన్నారు.. కావాలని ఎవరూ ప్రమాదం చేయరని, ఐపీసీలో స్టేషన్ బెయిల్ ఇవ్వటంతో పాటు శిక్ష కూడా రెండేళ్ళు ఉండేదని చెప్పారు. అయితే ఇప్పుడు పదేళ్ళు చేశారని కేంద్ర ప్రభుత్వం ఈసెక్షన్ విషయంలో పునఃపరిశీలించాలని కోరారు. ఈ నేపధ్యంలో పదిహేను సంవత్సరాలుగా ఒక్క ప్రమాదం కూడా చేయని ముగ్గురు డ్రైవర్లు మేకల నాగేశ్వరరావు, తాడిబోయిన నాగేశ్వరరావు, గరికెపల్లి దుర్గారావులను ఘనంగా సన్మానించి భారత రాజ్యాంగ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్‌రావ్, నందిగం గురవయ్య, వర్ల వెంకటేశ్వర్లు, బొక్క భాస్కరరావు, షేక్.సైదా, కొరబండి రాబర్ట్, చెన్నంశెట్టి రామకృష్ణ, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన యువనేత డాక్టర్ కోడెల శివరాం జన్మదిన సంబరాలు



పెదకూరపాడు మేజర్‌న్యూస్:
పల్నాటి పులి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద రావు తనయుడు సత్తెన పల్లి తెలుగుదేశం పార్టీ నియో జకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం జన్మదిన వేడుకలు నియోజకవర్గం లో అంబ రాన్ని అంటేలా జరిగాయి. ముందుగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత, తెలుగుమహిళ నాయకుల ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని పలు దేవాలయాల్లో, చర్చిలో, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. అదేవిధంగా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఉచితంగా పండ్లు, బ్రెడ్ అందజేశారు. అనంతరం పట్టణంలోని వృద్ధుల ఆశ్రమంలో, తెలుగుయువత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో సత్తెనపల్లిపార్టీ కార్యాలయం ఎన్టీఆర్‌భవన్‌లో నియోజకవర్గంలోని నకరికల్లు, ముప్పాళ్ళ, రాజుపాలెం సత్తెనపల్లి రూరల్ మండలం పార్టీ నాయకులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో తమ అభిమాన నాయకుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం జన్మదినాన్ని పురస్కరించు కొని భారీ కేక్ కటింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళ, తెలుగు యువత, ఐటీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల రవీంద్ర ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి



వినుకొండ మేజర్‌న్యూస్:
తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19 వర్ధంతి మాజీ మంత్రి దూళిపాల్ల వీరయ్య చౌదరి వర్ధంతినీ పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, ముష్టక్ అహ్మద్ లాయర్ సైదారావు నలబోలు రాంకోటేశ్వరావులు మాట్లాడుతూ భూస్వా ములు, పెత్తందారులు పేద బడుగు బలహీన వర్గాల వారి శ్రమను దోపిడీ చేస్తుంటే బలహీన వర్గాల బతుకు పోరాటానికి పరిటాల రవీంద్ర భరోసా కల్పించా రన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిల్లా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయ్‌బ్ ఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, పీవీ.సురేష్ బాబు, గన్నమనేని వెంకయ్య, గద్దె వీర మస్తానావు, గంగినేని ఆంజనేయులు, వంకాయలపాటి పేరయ్య, పాలెపోగు బాల గురవయ్య, గోరంట్ల హనుమంతరావు, రియల్ ఎస్టేట్ జానీ, బత్తుల గోవిందరాజులు, నంబుల గురునాథం,నలబోలు శ్రీనివాసరావు, పలువురు టిడిపి నాయకులు ఇంకా పరిటాల అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై కళాశాలలో వక్తృత్వం పోటీలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్
జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక నరసరావుపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా స్థాయిలో అన్ని కళాశాలలకు పలు రకాల పోటీలు నిర్వహించారు. ఓటు వినియోగాన్ని, ఓటు విలువను తెలుసుకునేలా వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలైన వారికి 25వ తారీకు ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో జరిగే సమావేశంలో కలెక్టర్ బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ తెలియజేశారు. ఈ పోటీలు వినుకొండ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాసరావు నిర్వహణలో జరిగాయి. ఈ కార్యక్రమాలకు వినుకొండ కళాశాల నుండి డాక్టర్ కె వి ఎస్ కోటేశ్వరరావు లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ ఎస్ శ్రీనివాసరావు , లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ బి నాగేశ్వరరావు, వి బాల యేసు గారు లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ సీఎం జగదీష్ లెక్చరర్ ఇన్ కామర్స్ మాచర్ల గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి జి రాజశేఖర్ లెక్చరర్ జువాలజీ పాల్గొన్నారు.

## కారంపూడి సిఐగా బాధ్యతలు చేపట్టిన చిన మల్లయ్యకు ఘన సత్కారం



కారంపూడి, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చిన మల్లయ్యని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం,దళిత బహుజన భీమ్సేన ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, దళిత బహుసేన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, దళిత బహుజన సంక్షేమ సేవాసంఘం జిల్లా నాయకులు కుందుర్తి వెంకటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

## పరిటాల రవికి ఘన నివాళులర్పించిన తెలుగుదేశంపార్టీ నాయకులు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:
నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా నాయకుడు స్వర్గీయ పరిటాల రవి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నమ్ముకున్న సిద్ధాంతాల కోసం ప్రాణాన్ని కూడా లెక్కచేయకపోవడం అతి కొద్ది మందికి మాత్రమే సాధ్యం అనీ,చివరి శ్వాస వరకూ ప్రజల శ్రేయస్సు కోసం జీవించిచారు,పేద బడుగు ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని ధారబోసిన వ్యక్తి పరిటాల రవి అనీ, ఆయన ప్రజలకు, టీడీపీ పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వివిధ హోదాల్లో గల పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా ఎమ్మెల్యే బొల్లా



నూజెండ్ల మేజర్‌న్యూస్:
ప్రతి ఆడపడుచుకు తాను అన్నగా భావించి పండుగకు కానుకగా చీర పంపిణీ చేయటం ఎంతో సంతోషంగా ఉందని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. మంగళవారం రాత్రి మండ లంలోని పెద్దవరం, కొత్త నాగిరెడ్డిపల్లి, పాత నాగిరెడ్డిపల్లి, లింగముక్కపల్లి, తంగిరాల, మృత్యుం జయపురం, చింతలచెరువు గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదగా మహిళలకు చీరలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్క అక్కాచెల్లెమ్మలకు పండుగ కానుకను అందించటమే ప్రధాన ఉద్దేశమన్నారు. సంవత్సరంలో తొలి పండుగ పెద్ద పండుగ అయిన సందర్భంగా వినుకొండ నియోజకవర్గంలోని ఈ పండుగ అందరూ ఎంతో సాంప్రదాయ పద్ధతిలో జరుకుంటారని, రైతులందరికీ ఈ పండుగ ప్రధానమైనదని, అన్నారు. ఆ భగవంతుడి చల్లని దీవెనలు మనం దరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

ప్రముఖ తెలుగు వార్తా దినపత్రికైన నేటిదినపత్రిక సూర్య క్యాలెండర్ ను శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి అవిషరించారు. పిడుగురాళ్ల పట్టణం లోని పార్టీ నాయకుల సమావేశంలో నేటి దినపత్రిక సూర్య జిల్లా ఇన్చార్జి యరగాని ఏసుబాబు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణ విలేకరులతో కలిసి ఆయన 2024 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య పేపర్ దినదిన అభివృద్ధి చెందాలని, పార్టీలకు అతీతంగా, నిజాలను నిర్భయంగా రాస్తూ, ప్రజాలకు, ప్రభుత్వానికి వారధిగా ముందుకు దూసుకుపోతున్న ఏకైక పత్రిక నేటి దినపత్రిక సూర్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులను అభినందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, పట్టణ అధ్యక్షుడు చింతా రామారావు, పార్టీ నాయకులు ఎండీ గఫార్, లోకల్ యూత్ నాయకులు గొట్టుముక్కల పవన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నాణ్యమైన వైద్యం అందుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని 34వ వార్డు సుగాలీ కాలనీకి చెందిన రమావత్ రామ్ సింగ్ నాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.40,000ల చెక్కును రాజేష్ నాయుడు బుధవారం అందజేశారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజేష్ నాయుడు మాట్లాడుతూ ఎంతో మంది పేదలు అధునాతన వైద్యం చేసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతను అందుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపి పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ దరియావలి, 34వ వంట కౌన్సిలర్ కోటా నాయక్, 35వ వార్డు కౌన్సిలర్ రమణి బాయి, శొంటి శ్రీను, మీసాల రవి పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అన్నగా పండుగ కానుక



నూజెండ్ల, మేజర్‌న్యూస్

నియోజకవర్గం లోని ఆడపడుచులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో మీ అన్న గా చిరు కానుక అందిస్తున్నామని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు తెలియజేశారు. జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని ప్రతి ఒక్క అక్కాచెల్లెమ్మలకు పండుగ కానుక ను అందించటమే ప్రధాన ఉద్దేశం అని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. నూజండ్ల మండలం లోని పెద్దవరం, కొత్త నాగిరెడ్డిపల్లి, పాత నాగిరెడ్డిపల్లి, లింగముక్కపల్లి, తంగిరాల, మృత్యుంజయపురం, చింతలచెరువు గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, సంవత్సరం లో తొలి పండుగ పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ సందర్భంగా వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి అడపడుచుకు తాను అన్న గా భావించి పండుగకు కానుక గా చీర పంపిణీ చేయటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పండుగ అందరూ ఎంతో సాంప్రదాయ పద్ధతిలో జరుకుంటారని, రైతులందరికీ ఈ పండుగ ప్రధానమైనదని, అన్నారు. ఆ భగవంతుడి చల్లని దీవెనలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముందుగా అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఆక్రమణలో కుంట భూమి

- కుంట విస్తీర్ణం 4 -89 ఎకరాలు
- అర ఎకరానికి పరిమితమైన కుంట
- ఇది ప్రభుత్వ స్థలం బోర్డు తో సరిపెట్టిన రెవెన్యూ అధికారులు
- రెవిన్యూ అధికారుల పాత్ర పై అనుమానాన్ని వ్యక్తం చేస్తున్న రైతులు
- కుంట భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలనీ కోరుతున్న రైతులు
- ఆక్రమణ దారుల నుండి కుంట భూమి ని స్వాధీనం చేసుకోవాలని రైతుల వినతి



కారంపూడి, మేజర్‌న్యూస్

కుంటలు ,చెరువులను ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసింది . భూమి విలువ పెరగడంతో వీటి పై ఆక్రమన దారుల కన్ను పడింది . ప్రజల ఆస్తిని కాపాడవసిన అధికారులు చూస్తూ ఉండటంతో ఆక్రమణదారులు రెచ్చిపోయి కుంట భూములను సైతం ఆక్రమించుకుం టు న్నారు. ఒక వేళా అధికారుల దృష్టికి విలేకరులు తీసుకు వెళ్లిన ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పాతి చేతు లు దులుపుకుంటున్నారు . అటువంటి సంఘటన కారంపూడి మండలం కారంపూడి గ్రామ సరిహ ద్దుల ఉన్న గిరిజన తండాకు అనుకోని ఆర్ అండ్ బి రహదారికి పక్కన ఉన్న కుంట ఆక్రమ ణకు గురిఅయింది . 772 -3 సర్వే నెంబర్ లో 4 .89 ఎకరాల విస్తీర్ణంలో కుంట ఉంది . నేడు కుంటను పరిశీలిస్తే అరఎకరంలో కుంచించుకు పోయిందంటే ఆశ్చర్యం పోనక్కర లేదు. అర ఎకరంలో ఉన్న కుంటను సైతం మట్టి ని తోలి పూడ్చే స్తుంటే ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి విలేకరులు తీసుకువెళ్లారు . రెవిన్యూ సిబ్బంది కుంట వద్ద బోర్డు పాతి చేతులు దులుపుకున్నారు . బోర్డు పాతి నేటికీ సుమారు 25 రోజులు అవుతుంది. కనీసం కుంటను సర్వే చేసి ఆక్రమ ణకు గురైన కుంట భూమిని స్వాధీనం చేసుకొని హద్దు రాళ్ళు పాతకపోవడం వెనుక ఆక్రమ దారులకు రెవిన్యూ అధికారుల మద్దతు ఉందనే అనుమానం రైతులు వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా కుంట భూమిని సర్వే చేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తెదేపాలోకి చేరికలే రాబోతున్న ఎన్నికల ఫలితాలకు సంకేతం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న చేరికలే రాబోతున్న ఎన్నికల ఫలితాలకు సంకేతమన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. మునిగిపోయే నావలా మారిన వైకాపా నుంచి సురక్షితంగా బయట పడాలని అనేకమంది ఆ పార్టీ నుంచి కూడా తెలుగుదేశం పార్టీలోకి చేరుతుండడమే ప్రజాభిప్రాయానికి సంకేతమని తెలిపారు. ఈ మాట తెలుగుదేశం పార్టీ ఎప్పట్నుంచో చెబుతునే ఉందని, సమయం కోసం ఎదురు చూసిన వారంతా ఇప్పుడు ఒక్కొక్కరిగా నిర్ణయం తీసుకుంటారని అన్నారు ప్రత్తిపాటి. స్థానికంగా యడ్లపాడు మండలం ఉప్పరపాలెం పంచాయతీకి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రత్తిపాటి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 30 కుటుంబాలకు చెందిన వారు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. వీరందరికీ ప్రత్తిపాటి పుల్లారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపా వచ్చిన దగ్గర నుంచి ఈ గ్రామానికి ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో నిరాశ చెంది తెదేపాలో చేరినట్లు వారంతా తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గ్రామ, మండల, అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు, రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ఇదే పరిస్థితి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలోకి పోటెత్తుతున్న వలసలు చూస్తుంటే మరికొన్ని రోజుల్లో, ఎన్నికలకు ముందే వైకాపా ఖాళీ అయినా ఆశ్చర్య పోనవసరం లేదన్నారు.

## ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. బుధవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక నరసరావుపేట భువన చంద్ర హాలులో సభ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అమలవుతున్న బంగారుతల్లి కార్యక్రమం గిరించి వివరించారు."బంగారు తల్లి" పథకానికి సంబంధించిన వివరాలను ఆన్ లైన్ నమోదు కార్యక్రమం ప్రారంభం చేసినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా వ్యవరించే వారి కోసం తల్లి దండ్రులకు తెలియజేయాలని తెలిపారు. చదువుతో పాటు ఆడపిల్లల భద్రత కూడా ముఖ్యమని పేర్కొన్నారు. భువనచంద్ర టౌన్ హాల్లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది. ఆడపిల్లలు జీవితం లో ఒక లక్ష్యాన్ని ఏర్పరచు కొని, దానిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. విద్య తో పాటు నైతిక విలువలు పాటించాలని, తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుకునే వయసు లో సెల్ ఫోన్ వినియోగం అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల స్థాయి లో అన్ని వసతులను కల్పిస్తూ విద్యను అందిస్తోందని, ఈ అవకాశాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆడ పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తు న్నారని, సేఫ్ గా ఉండడానికి తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, చదువుకునే వయసు లో పెళ్లి ప్రస్తావన మంచిది కాదని అన్నారు. 20 ఏళ్ళ లోపల గర్భం ధరిస్తే కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలికల సంక్షేమం కోసం జాతీయ బాలికల దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. జాతీయ బాలికా దినోత్సవం-2024 రోజున పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందించా రు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడారు, ఆడ పిల్లలంటే జిల్లా కలెక్టర్ కు అమితమైన ప్రేమని, ఆడపిల్లల కోసం సంక్షేమ పథకాలను భారీగా ప్రవేశపెట్టిన ఘనత, జిల్లా కలెక్టర్ దని కొనియాడారు. సమావే శంలో బాలల సంరక్షణ డి.ఐ.పి.సీ.వో విజయ్ కుమార్ బాలల హక్కుల చట్టాల గురించి, బాలికల చైల్డ్ మ్యారేజ్ గురించి వివరించారు. బాలికల హక్కుల కోసం, చైల్డ్ మ్యారేజ్ జరపకుండా ఆపేందుకు, మహిళలు అక్రమ రవాణా జరగకుండా అడ్డుకోవడానికి మహిళా పోలీసులు సచివాలయ స్థాయిలో తీసుకుంటున్న చర్యలను వారు వివరించారు. వీరితో పాటు జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్ప శ్రీ, డి.ఎం.హెచ్.ఓ రవి, స్త్రీ మహిళా సంక్షేమ శాఖ అధికారిని, బాలల సంరక్షణ అధికారులు విజయ్ కుమార్, డి.సి.పి.ఓ విజయ్ కుమార్, డి.ఆర్.డి.ఎ పి.డి బాలు నాయక్, దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. జిల్లా నలు మూలల స్కూల్లో నుంచి 8,9,10 తరగతి లు చదువుతున్న బాలికలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ టీచర్లు, సూపర్ వైజర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉంది

### వైసిపి నాయకులు జి.వెంకటేశ్వరరెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వేధింపుల నుండి నన్ను నా కుటుంబాన్ని రక్షించండనీ నరసరావుపేటకి చెందిన వైసిపి నాయకులు గున పాటి వెంకటేశ్వరరెడ్డి బుధ వారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు. దాంతో వైసిపి పార్టీలో కలకలం రేగింది. ఎప్పటికే ఎమ్మెల్యే పట్ల అసమ్మతితో నరసరావుపేట నియోజక వర్గంలో ఒక గ్రూపు తయారైంది. దీనికి తోడు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇటువంటి ఆరోపణలు రావ టం నియోజకవర్గంలో చర్చినియాంశమైంది. ఇటీవల ఎమ్మెల్యే వ్యతిరేక వర్గాన్ని తాడేపల్లికి పిలిచి ఎమ్మెల్యే వలన ఎమైనా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని ఎంపీ విజయసాయిరెడ్డి కోరారు. దానికి స్పందించిన అసమ్మతి నేతలు ఒకరి తర్వాత ఒకరు నియోజకవర్గంలో చోటు చేసుకున్న అనేక సంఘటనల గురించి ఎంపీ విజయసాయిరెడ్డికి చెప్పినట్లు ఆయన తెలిపారు. వెంకటేశ్వర రెడ్డి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతి గురించి యంపీ విజయసాయిరెడ్డికి ఫిర్యాదు చేశారని కక్షగట్టి వేధిస్తున్నాడని ఆరోపించారు. నరసరావుపేటలో 2015లో తను పొలం కొను గోలు చేశానని ఆ పొలం తనకు ఇవ్వమని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వేధిస్తున్నాడని వెంకటేశ్వరరెడ్డి ఆరోపణ చేశారు. గోపిరెడ్డికి రెండు దఫాలుగా 23 లక్షల లంచం ఇచ్చినా విడిచి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అర్ధరాత్రి తన ఇంటికి ఎమ్మెల్యే అనుచరులు జాన్ మరికొందరు వచ్చి దాడి చేశారని తెలిపారు. తనను తన కుటుంభంకి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి వల్ల ప్రాణహాని ఉందని పోలీసులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## పరిటాల రవికి నివాళి



నరసరావుపేట మేజర్ న్యూస్

దివంగత నేత,మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నరసరావుపేట ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నివాళులర్పించారు..అనంతరం అరవింద బాబు మాట్లాడుతూ భూస్వాములు,పెత్తందారులు పేద బడుగు బలహీన వర్గాల వారి శ్రమను దోపిడీ చేస్తుంటే బలహీన వర్గాల బతుకు పోరాటానికి పరిటాల రవీంద్ర భరోసా కల్పించారన్నారు.పెత్తందారుల పెత్తనాన్ని వ్యతిరేకించి బూర్జువా పార్టీల శాసనాలకు బూజు పట్టించి బంజరు భూములను పేదలకు పంచిపెట్టిన మహనీయుడని కొనియాడారు.రాయలసీమలో బడుగుల బతుకు పోరాటానికి బసటగా నిలిచిన మహనీయునిగా పరిటాల రవి పేరు రాయలసీమ చరిత్రలో మిగిలిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మేత కోటి రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి రామిరెడ్డి,రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి వనమా శివ, మాజీ ఎంపిపి కడియం కోటి సుబ్బారావు,వనమా పవన్, యల్లమందరెడ్డి, చుక్కపల్లి చంద్రమౌళి,తిరుమలశెట్టి వెంకటే శ్వర్లు, మతంగి బంగారం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో నాగేంద్రబాబు

నరసరావుపేట మేజర్ న్యూస్



స్థానిక బత్తిని గార్డెన్స్‌లో జరిగిన కాపు సోదరులు ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సినీ నటుడు, నిర్మాత నాగేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాపు సమావేశం అనంతరం ప్రత్యేకంగా నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ మరియు రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని నాగబాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# నరసరావుపేటలో కార్మిక చైతన్య బస్సుయాత్ర

నరసరావుపేట మేజర్ న్యూస్

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రలో భాగంగా బుధవారం టిఎన్‌టియుసి రాష్ట్ర అద్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు ఆధ్వర్యంలో నరసరావుపేట కు చేరుకుంది.పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు ఎన్టీఆర్ కి నివాళులు అర్పించి కార్మిక జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అద్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో కార్మికుల కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయని, వైసిపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి జరిగిన అన్యాయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వారికి ఏవిధంగా న్యాయం చేస్తామో తెలియజేసి వారిని చైతన్య పరచడానికి చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటో తారీఖున జీతాలను అందించారని, ఈ వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సరైన సమయంలో ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో





ఉందన్నారు. గతంలో రాష్ట్రం భవన కార్మికులు సరిపోక ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి ఇక్కడ పని చేస్తుండేవారని, ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక కనీసం ఇక్కడ ఉన్నటువంటి భావన కార్మికులకు కూడా పని లేకుండా పోయిందన్నారు. రాష్ట్రం లో యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా అమ్ముకుంటు న్నారన్నారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల అందరికి 10వేల రూపాయలు ఇస్తామని చెప్పి, 10లక్షల పైగా ఉన్నటువంటి ఆటో డ్రైవర్లు ఉంటె వారిలో కనీసం సగం మంది కి కూడా ఇవ్వకుండా ఆటో డ్రైవర్ల ను మోసం చేస్తున్నారని, అదేవిధంగా డీజిల్ రేట్లు కూడా రెండు రేట్లు పెంచి వారి రక్తం పిండుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు గారు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, విశాఖ ఉక్కును ప్రయివేట్ కరణ చేసి కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. కృష్ణ పట్నం ఓడరేవును కూడా ప్రయివేట్ కరణ చేసి అందులో ఉన్న అనేక మంది ఉద్యోగులను కూడా తొలగించారని, అంగన్వాడీలు, మున్సిపాలిటీ కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగస్తులు నిత్యావసర రేట్లు పెరగటంతో ఎవ్వరు కూడా ఈ వైసిపి ప్రభుత్వం లో ఆనందంగా లేరని, ఇదంతా చూస్తుంటే రాష్ట్రాన్ని పరిపాలించడంలో ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని అన్నారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో కార్మికులంతా ఏకమయ్యి ఈ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి, టిడిపి జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొగంటి లెనిన్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, జిల్లా అధ్యక్షులు బాషా, ప్రధాన కార్యదర్శి జాస్తి చంద్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, నాయకులు మందలపు వెంకట రత్నం, జిపి. కుమార్, తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మునిసిపల్ నిధులు స్వార్ధానికి ఉపయోగించిన ఎమ్మెల్యే బొల్లా

**-పట్టణ శాశ్వత త్రాగునీటి పథకాన్ని అటకెక్కించిన అసమర్ధ ఎమ్మెల్యే**

**-పన్నుల భారం మోపి నిలువు దోపిడీ చేసిన జగన్ రెడ్డి**

**-పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శ**





వినుకొండ మేజర్ న్యూస్:

జగన్ రెడ్డి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలో ఇంటి పన్ను, నీటి పన్ను చెత్త పన్ను అంటూ పన్నుల భారం మోపటమే కాక విద్యుత్తు చార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలపై పెను భారాన్ని మోపి నిలువు దోపిడీ చేశారని ఇటువంటి దగాకోరు అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఏడవ వార్డు కౌన్సిలర్ పత్తి వేదవతి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బాబు షూరిటి- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించగా జీవి ఆంజనేయులు హాజరై టిడిపి మినీ మేనిఫెస్టో ను ఇంటింటికి తిరిగి ప్రజల వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరుతో కంటితుడుపు పథకాలతో ప్రజలను మభ్యపెట్టి పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి ఆయా వర్గాలను అన్యాయం చేశారన్నారు. అవినీతి అక్రమాలు దుర్మార్గాలను ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు దాడులు చేయించి అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలన సాగించారని ప్రజలకు వివరించారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పట్టణ పుర ప్రజలను నిత్యం దగా చేస్తూనే ఉన్నాడని ఎద్దేవా చేశారు. పట్టణంలోని 32 వార్డుల్లో ప్రజల మౌలిక వస్తువులకై ఖర్చు చేయాల్సిన నిధులను తన స్వార్థం కోసం ఆస్తులకు విలువ పెంచుకునేందుకు మునిసిపాలిటీ నిధులు తీసుకువెళ్లి రోడ్లు వేయించుకొని అభివృద్ధికి తూట్లు పొడిచిన ప్రజా వ్యతిరేకి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని అన్నారు. వినుకొండ పట్టణంలో దశాబ్దాలుగా నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని దగ్గరగా చూసి నాడు శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేసి శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో 159 కోట్లు శాశ్వత త్రాగునీటి పథకానికి నిధులు టిడిపి హయాంలో వినుకొండ మున్సిపాలిటీకి తీసుకురావడం జరిగిందన్నారు. శాశ్వత త్రాగునీటి పథకాన్ని అటకెక్కించిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మున్సిపాలిటీ పరిధిలో సింగర చెరువులో మట్టి పూడికలు తీయించేందుకు ప్రభుత్వానికి నివేదించి చెరువు కట్టలు పోసి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించానంటూ నిత్యం మోసం చేస్తున్నాడని వివరి ంచారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మానకొండ శివప్రసాదరావు, జన సేన పార్టీ జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు, పల్ల మీసాల దాసయ్య, సౌదాగర్ జానీ భాష పివి సురేష్‌బాబు, జుజ్జూరి గీతాంజలి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ,పెమ్మసాని నాగేశ్వరరావు, డాక్టర్ చలపతిరావు, మక్కెనకొండలు, కుంటా గురునాథం, సాంబశివరావు, అజీజ్, కాసిం పేరా, రాజా, సుంకర శ్రీనివాసరావు ,రియల్ ఎస్టేట్ జానీ, దస్తగిరి, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, లింగా రామయ్య ఆదిరాములు, సోమేపల్లి శ్రీనివాసరావు,బాజి, మన్యం ఆదిలక్ష్మి, ముప్పడి చౌడమ్మ, లక్ష్మి బసవమ్మ, అన్నపూర్ణ, భట్టుల బాలరాజు, జనసేన పార్టీ సైనికులు వీర మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఓ పెద్ద మోసగాడు...జగన్ పాలనలోనే సంక్షేమం:ఎమ్మెల్యే

నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట మండలంలోని కేసనపల్లి గ్రామ పంచాయతీ ఎస్ ఆర్ కే టి కాలనీలో గడపగడపకు మనబిప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పొందిన లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి ఎంత మొత్తంలో ఆర్థిక సహకారం అందించారని వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డా॥గోపిరెడ్డి గారు మాట్లాడుతూ అభివృద్ధి ద్వారా కాలనీలో 3.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని. నాడు పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీలు అన్ని నిలబెట్టుకుంటూ సీఎం జగన్ సగర్వంగా అడుగులు వేస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ అఖండ మెజారిటీతో మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని జగనన్నకు బహుమతిగా ఇవ్వడానికి ఎదురుచూస్తున్నా రని కావున ప్రతి ఒక్కరు తండోపతండాలుగా తరలివచ్చి జగనన్నకు మద్దతుగా నిలబడదాం అని తన, మన భేదం చూడకుండా రాజకీయాలకు అతీతంగా అర్హత ఒక్కటే ప్రామాణికంగా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల పక్షాన నిలిచారన్నారు. చంద్రబాబు అనే వ్యక్తి మోసగాడనే విషయం అందరికీ తెలుసునని ఎట్టి పరిస్థితుల్లోనూ మోసగాళ్లను వాళ్ళ దరికి కూడా చేరినివ్వరని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్ లు, సచివాలయ గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియ వివిధ హొదాలలో ఉన్న నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో టీఎన్‌టీయుసీ భారీర్యాలీలో యరపతినేని







పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్
పిడుగురాళ్ల పట్టణంలో బుధవారం టీఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు గొట్టేముక్కల రఘురామరాజు చేపట్టిన టెక్కలి టు కుప్పం కార్మిక చైతన్య బస్సుయాత్ర చేపట్టారు. పిడుగురాళ్ల పట్టణంలోకి ప్రవేశించిన సందర్భంగా గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఘనంగా స్వాగతం పలికారు. పిడుగురాళ్ల పట్టణ కార్యాలయం వద్ద నుండి పిల్లుట్ల రోడ్డులోని షాదిఖానా వరకు సుమారు 300 ఆటోలు,600 ద్విచక్రవాహనాలతో ర్యాలీ చేపట్టారు. అక్కడ పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసినివాళు లర్పించి, టిఎన్టియుసి పతాకాన్ని ఆవిష్కరింపజేశారు.

అనంతరం షాదిఖానలో పల్నాడు జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో యరపతినేని శ్రీనివాసరావు, టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కుల రఘురామరాజు లు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సర్వతో ముఖాభివృద్దిగా అభివృద్ధి చెంది, కార్మికులు కర్షకులు, చిన్న పరిశ్రమల వాళ్ళు చేతి పనివాల్లు సంతోషంగా జీవించారాన్నారు. అన్ని వర్గాల కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా పనిముట్లు, సబ్సిడీ రుణాలు ఇవ్వటమే కాక కార్మికులకు ప్రమాద భీమా, చంద్రన్న భీమా అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. 2019లో ఒకే ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కార్మికులు, కర్షకులు, భవన నిర్మాణ కార్మికుల పొట్ట గొదుతున్నరన్నారు. పండుగ కానుకలు, పెళ్ళికానుకలు, చంద్రన్న భీమా లాంటి బృహత్తర పథకాలను అటకెక్కించి, ఇసుకను దోపిడీ చేస్తూ భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని లేక పస్తులు ఉండే విధంగా చేసి వారు వలసలు పోయే విధంగా చేసిన ఘనత ఈ వైసీపీ పార్టీదన్నారు. ఐదు రూపాయలతో కడుపునిండా భోజనం పెట్టే అన్న క్యాంటీన్లను కూడా కూల్చివేసిన ఘనత వైసీపీదే అన్నారు .కార్మిక సోదరులు ప్రజలు వాస్తవాల్ని గ్రహించి రేపు జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. గతంలో యరపతినేని శ్రీనివాసరావు శాసనసభ్యులుగా ఉన్న కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసరని, సొంత డబ్బులతో భీమా గట్టి ప్రతి ఒక్కరికి చంద్రన్న భీమా వర్తింపజేశారన్నారు.రానున్న రోజుల్లో టిఎన్టియుసి కార్మికులకి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామన్నరు.ఆటో కార్మికులకు, రైస్ మిల్లు, దాల్ మిల్లు, సున్నమిలలో బట్టీల్లో పనిచేసుకునే కార్మికులకు ఆరోగ్య భీమా కార్డులు, లైసెన్స్ లేని వారికి ఫ్రీగా లైసెన్సులు ఇప్పించడమే కాక, పిడుగురాళ్ల పట్టణంలో ఆటో స్టాండ్ లు కూడా ఏర్పాటు చేసి పోలీసులచే ఇబ్బందులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ టిఎన్టిసి అధ్యక్షులు యరగాని వెంకట్, కార్యవర్గం క్యాలెండర్ ఆవిష్కరించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న షేక్ మున్నాను పల్నాడు జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా నియమింపజేసి సభకు పరిచయం చేశారు. అలాగే టీఎన్‌టీయుసీ కమిటీ యరపతినేని శ్రీనివాసరావు, గొట్టేముక్కల రఘురామరాజుని గజమాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగెళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి జోన్ ఇంచార్జ్ కోగంటి లెనిన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బతి ఫణీశ్వరరావు, పరుచూరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు నాగోతు శివాజీ, రాష్ట్ర కోశాధికారి ఆకుల సూర్యప్రకాష్, పిడుగురాళ్ల పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల గాలయ్య, ఉపాధ్యక్షులు జనతా గ్యారేజ్ సైదా, మండల అధ్యక్షులు షేక్ బ్యాటరీవలి, పాండు రంగ శ్రీను, తురక వీరాస్వామి, గండికోట వెంకటేశ్వర్లు, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాసింసైదా, షేక్ బాబావలి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీను, పణితి రవి, సయ్యద్ అమీర్‌అలీ, వడ్డవలి సాంబశివరావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు, మందా డేవిడ్, వాచర్ బుడే తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాతో ఐకమత్యం, స్నేహభావం

### ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
### అచ్చంపేటలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి పోటీలు ప్రారంభం



పెదకూరపాడు మేజర్‌న్యూస్ :
ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఐకమత్యం, స్నేహభావం పెంపొందుతాయని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఆడుదాం ఆంధ్రలో భాగంగా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయన్నారు. ఆటలు ఆడడం ద్వారా బీపీ, డయాబెటిస్ వంటి దరిచేరకుండా ఉంటాయన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో నైపుణ్యమున్న క్రీడాకారులను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుచుకనేలా చేసే ప్రయత్నమే ఆడుదాం ఆంధ్ర అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల్లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించేందుకు సీఎం వైఎస్ జగన్ రాష్ట్రమంతటా ఆటల పండుగ ఏర్పాటు చేశారన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తూ గతంలో ఇలాంటి కార్యక్రమాన్ని ఎవరూ చేపట్టలేదన్నారు. నాడు నేడు ద్వారా స్కూళ్లు బాగుచేయడం, 15 వేల సచివాలయాల నిర్మాణం, సచివాలయాల్లో 1.30 లక్షల మందికి ఉద్యోగాలు వంటి ఎన్నో పనులు ఊహకందని విధంగా సీఎం వైఎస్ జగన్ సక్సెస్ చేశారన్నారు. ప్రతి అడుగులో అంచనాలు మించి పనిచేసిన సీఎం వైఎస్ జగన్ ఆడుదాం ఆంధ్ర ద్వారా అంతర్జాతీయ వేదికలపై మన దేశ జెండా ఎగురవేయడంతో పాటు రాష్ట్రానికి గుర్తింపు తెచ్చే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు.

## జగన్‌పై సమరంలో ప్రతికార్యకర్త ఒక సైనికుడే కావాలి: ప్రత్తిపాటి

### తెదేపా సమగ్ర శిక్షణ కార్యక్రమంలో శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:
రానున్న ఎన్నికల సమరానికి తెలుగుదేశంలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా నిలబడాలని, నియంత జగన్‌ను ఓడించి, తరమడమే అందరి లక్ష్యం కావాలన్నారు. మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ముందున్నది ఎంతకైనా తెగించే ప్రమాదకరమైన ప్రత్యర్థిని, అలాంటి వ్యక్తుల్ని, పార్టీల్ని ఎదుర్కొనే క్రమంలో మరింత అప్రమత్తత, సన్నదత అవసరమని పార్టీ శ్రేణులకు ఆయన హితబోధ చేశారు. ఇవే విషయాలపై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెదేపా సమగ్ర శిక్షణ కార్యక్రమంలో మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమ, జవహర్‌తో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఓటరు జాబితా పరిశీలన, సోషల్ మీడియాలో ప్రచారం, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, రియల్ టైమ్ స్ట్రాటజీ, మన టీడీపీ యాప్‌పై విస్తృత ప్రచారం కల్పించేలా ఇప్పటికే నియోజకవర్గానికి ఐదుగురి చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. 35 నియోజకవర్గాల నుంచి ఎంపిక చేసిన వారంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ రాష్ట్రానికి చేసింది ఏమిటో? చేయనిది ఏమిటో ఆ పార్టీని వీడుతున్న నాయకులే చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే ఏప్రిల్ మూడవ వారంలోనే ఎన్నికలన్న సంకేతాల నేపథ్యంలోనే మిగిలి ఉన్న కొద్ది రోజులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో, యుద్ధోన్ముఖులై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నవరత్నాలు, బటన్‌నొక్కుడుల పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న ఇదే జగ్ వారి నుంచి ఎన్నివేల కోట్ల రూపాయలు దోచేశాడో వివరించి



చెబితే చాలన్నారు ప్రత్తిపాటి. జగన్‌వైఫల్యాల్ని, నిర్వా కాలను ఎండగడుతునే తెలుగు దేశం-జనసేన కూట మిపై అధికార పక్షం దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, క్షేత్రస్థాయిలోని లోటుపాట్లు గమనించి సరిచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. అధికారపక్షం ఆగడాలు, సంక్షేమ పథకాల్లో కోతలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు వద్దకే నేరుగా పార్టీ శ్రేణులు వెళ్లి వైకాపా అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వివరించాలన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా

### జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



నరసరావుపేట మేజర్‌న్యూస్
గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకులలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంప్రసాద్ అన్నారు. బుధవారం శంకరభారతిపురం స్కూల్ గ్రౌండ్లో నియోజకవర్గంస్థాయి ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో క్రీడా ఆసక్తి కలిగించేలా రు.1206కోట్లు వ్యయంతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన ఇప్పటికే గ్రామ స్థాయి మండల స్థాయి క్రీడలను పూర్తి చేసుకోవడం జరిగిందని నేటి నుంచి నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్స్ నిర్వహించుకుంటున్నామన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రతిభావంతులు చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు.

గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు ప్రతిభ ఉన్న యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు ఇది ఒక చక్కని అవకాశంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్నామన్నారు.

## ఓటర్ దినోత్సవంపై అవగాహన



నరసరావుపేట మేజర్ న్యూస్
జాతీయ ఓటర్ దినోత్సవం పై అవగాహన కల్పించే విధంగా ట్రెక్కింగ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. బుధవారం పలనాడు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన కొండవీటి కోటను సందర్శించి ట్రెక్కింగ్ నిర్వహించి 14వ జాతీయ ఓటర్ దినోత్సవ బ్యానర్ను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఓటర్ దినోత్సవం పై అవగాహన కల్పించే విధంగా ట్రెక్కింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు, కొండవీటి కోట అభివృద్ధి కమిటీ ప్రతినిధి శివారెడ్డి యువతీ యువకులు పాల్గొన్నారు.